తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

## మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్‌ల అధ్వర్యంలో పట్టణంలోకి అశోక్‌నగర్, మేరిట్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్, విద్యార్థిని విద్యార్థులకు జిల్లా గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకే నూతన జీఓ ప్రకారం జిల్లా పోస్టుల్లో 95శాతం ఉద్యోగావకాశాలు వస్తాయని, అన్ని వనరులు, సహజ సంపద, అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏరాపటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భవాని, నవనీత, ఇందుమతి, నవ్యశ్రీ, అకాష్, అశోక్, యశ్వంత్, అనిత, రాజా, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు సోకే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

**తుంగతుర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**



ప్రస్తుత సీజన్లో పశువులకు సోకే చర్మవ్యాధులపై రైతులకు అవగాహన కలిగి ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ మమత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ముద్ద చర్మవ్యాధి నివారణ పై పశువులకు టీకాలు వేసి మాట్లాడారు. ప్రస్తుత సీజన్లో ముద్ద చర్మవ్యాధి తెల్ల పశువులకు సోకుతుందని అన్నారు. ఈ వ్యాధి చూసిన పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 180 కి పైగా పశువులకు వ్యాక్సినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి యాదమ్మ ఎంపీటీసీ తో పాటు గోపాలమిత్ర కార్యకర్తల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**అధికారులందరు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్**



**సూర్యాపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** జిల్లాలో వానాకాలం పంట కొనుగోలుకు ఈ నెల 22న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ చాంబర్ నందు యస్. మోహన్ రావు తో కలసి ఖరీఫ్,2022 ధాన్యం కొనుగోలు పై అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డిఆర్డీఏ ద్వారా 100, డి.సి.ఓ ద్వారా 85 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాటు చేసే కేంద్రాలలో అన్ని వసతులు కల్పిస్తూ రైతులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే మరి కొన్ని కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. పంట పండించిన రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే విదంగా అలాగే తేమశాతం 17 శాతం మించకుండా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన తో పాటు ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్-ఏ రూ.2060, గ్రేడ్ సి కామన్ వెరైటీ రూ.2040 కల్పించాలని సూచించారు. ఏర్పాటు చేసే అన్ని కేంద్రాలలో ధాన్యం శుద్ధి మిషన్లు, తేమశాతం మీటర్లు, ఖంటాలు తప్పక అందుబాటులో ఉంచాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతులకు పూర్తిగా సహకరించాలని సూచించారు. ఇతర జిల్లాల నుండి ధాన్యం రాకుండా చెక్ పోస్టులు లో గట్టి నిఘా ఉంచాలని అలాగే జిల్లాలో వర్షాలు తరుచుగా పడుచున్నందున కొనుగోలు చేసే ధాన్యం తడవకుండా వాటర్ ప్రూఫ్ టార్పాలిను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

## నాగార్జునసాగర డ్యాం 20 క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

**నాగార్జునసాగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ జలశయానికి శ్రీశైలం జలాశయం నుండి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. దీంతో నాగార్జునసాగర్ డ్యాం 20క్రస్ట్‌గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 20గేట్లలో 12గేట్లు 5అడుగల ఎత్తు 8గేట్లు 10 అడుగుల ఎత్తు ఎత్తి 3,80,704క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం పూర్తి నీటిమట్టం 590అడుగులు కాగా ప్రస్తుల నీటిమట్టం 589.70అడుగులు, టీఎంసీలలో 311.1486కు సమానం. నాగార్జునసాగర్ జలాశయానికి శ్రీశైలం నుండి 4,25,237క్యూసెక్కుల నీరు వస్తుంది. సాగర్ కుడి కాలువ ద్వారా 8067క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4613క్యూసెక్కుల నీరు విద్యుత్ కేంద్రం ద్వారా 30,003క్యూసెక్కుల నీరు ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800క్యూసెక్కుల నీరు, మొత్తం నీటి విడుదల 4,25,237క్యూసెక్కులుగా ఉంది.

## కస్తూరిభా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మునగాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

స్థానిక కస్తూరిభా పాఠశాలను జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను పలు పాఠ్య పుస్తకాల్లోని పాఠ్యాంశాలను అడిగారు. విద్యార్థినిలు పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం మెను ప్రక్రియను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినిల సంరక్షణకు ఉపాధ్యాయులు తమ వంతు భాద్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి బి. జ్యోతి, ఉపాధ్యాయునిలు స్వాతి, భూలక్ష్మి, జ్యోతి, విజయలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి: రిటైర్డ్ ఐఎఎస్ చక్రపాణి

**నడిగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

విద్యార్థులు ఎంచుకునే లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని, అనుకున్న లక్ష్యాలు ప్రణాళికాబద్ధంగా సాగించాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డి. చక్రపాణి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం గురుకుల కళాశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. సివిల్ సర్వీస్ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి కళాశాలలో గ్రంధాలయాలను ఉపయోగించుకోవాలని, వార్తా పత్రికలను చదువుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. తెలుగుతో పాటు ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పెంచుకుని ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలను విద్యార్థులంతా కలిగి ఉండాలన్నారు. సివిల్ సర్వీస్ పరీక్షలు ఉద్యోగాలకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఆసక్తి ఉన్న విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. సివిల్ సర్వీస్, సెంట్రల్ సర్వీస్‌ల రకాల వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. నేటి సమాజంలో సైన్స్ ప్రాధాన్యత, దేశంలో సైన్స్ ఇనిస్టిట్యూట్‌కు సంబంధించి సమగ్ర సమాచారాన్ని తెలియజేశారు. పలువురు లెక్చరర్స్‌కు పలు అంశాలపై అసైన్‌మెంట్ ఇచ్చారు. ఇంటర్మీడియెట్ సైన్స్ విద్యార్థులు సైన్స్ ప్రాధాన్యతను గుర్తించి శాస్త్రవేత్తలుగా తయారై నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. గొప్ప శాస్త్రవేత్తలు, మేధావులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు సరస్వతి దేవి చిత్రపటానికి చక్రపాణి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్నె సోమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కాలనీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కోదాడ రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త** పట్టణంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత్ పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్, మన ఊరు - మన బడి పనులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు కూడికలు, తీసివేతలు, భాగహారాలు, గుణింతాలు ఒక్కొక్కటి వేసి అందరూ పరిష్కరించారో లేదోనని పరిశీలించారు. అదే విధంగా తెలుగులో వాక్యాలు చదివే ప్రక్రియను కూడా నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారులు జనార్ధన్, శ్రవణ్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్, ఏఈ ఓబులేసు, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రూ.1.30 లక్షల ఆర్ధిక సహాయం అందజేత

**నడిగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు షేక్ మైబెల్లి గత సంవత్సరం మృతి చెందాడు. తెలంగాణ భవన నిర్మాణ, సంక్షేమ మండలి నుండి రూ. 1.30 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు కాగా శుక్రవారం మృతుడి భార్య హుస్సేన్‌భీకి భవన నిర్మాణ కార్మికులు అందజేశారు. కార్మికులంతా అండగా ఉంటూ ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. భవన నిర్మాణ కార్మికులంతా సంక్షేమ బోర్డులో పేర్లను నమోదు చేయించుకోవాలని ఆ సంఘం నాయకులు కోరారు. సంక్షేమ పథకాలు అందాలంటే వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పల్లపు తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి గుండా తిరుమలేష్, కోశాధికారి వీరబాబు, గౌరవ అధ్యక్షులు పెద్ద వెంకన్న, నాగరాజు, ఎల్లయ్య, లక్ష్మయ్య, శ్రీను, గురవయ్య, ఉప్పయ్య, హరిప్రసాద్, రాములు, మహిముద్, శోభన్, పరశురాములు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే తెరాస అభ్యర్థిని గెలిపిసాయి

**ఆలేరు టౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**



తెరాస సంక్షేమ పథకాలే టీ ఆర్ ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపిస్తాయని ఆలేరు యూత్ పట్టణ అధ్యక్షులు పూల శ్రవణ్ అన్నారు. శుక్రవారం న మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు లచ్చమ్మ గూడెం లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా చరవాణి ద్వారా మాట్లాడుతూ. గొర్ల కాపరుల కు నగదు చేసిన సందర్భంగా కెసిఆర్ పై హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతు పెట్టుబడి సాయం కు రైతుబంధు, రైతు ప్రమాద కు రైతు బీమా, వ్యవసాయ రంగానికి 24 గంటలకు ఉచిత విద్యుత్ ను, కెసిఆర్ కిట్టు, ప్రచారం చేస్తూ మునుగోడు ప్రజలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభ్యర్థి ని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో 6 వార్డు కౌన్సిలర్ రాయపూరం నర్సింహులు, పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**పెన్ పహాడ్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి మిర్యాలగూడ నుండి గ్రామం మీదుగా సూర్యాపేట వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ దనియాకుల కోటమ్మ సత్యనారాయణ,గ్రామస్థుల ఆధ్వర్యంలో గ్రామంలో ఆర్టీసీ వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో సమావేశం నిర్వహించగా సూర్యాపేట డిపో మేనేజర్ కు వినతిపత్రాన్ని అందించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి ప్రతి రోజు మూడు సార్లు బస్సు సౌకర్యం కల్పిస్తే కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ప్రయాణికుల సౌకర్యం కల్పించినట్లు అవుతుందని తెలిపారు బస్సు సౌకర్యం లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు సుదూరంలో ఉన్న పాఠశాలకు వెళ్లడానికి ప్రస్తుతం బస్సు వస్తున్న విద్యార్థులకు మాత్రమే సౌకర్యంగా ఉందని అన్నారు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హుస్సేన్,గ్రామస్థులు నాగయ్య,ఉపేందర్,సైదులు,శ్రీనివాస్,ప్రసాద్,పిచ్చయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది దనియాకుల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బీసీ బంధును వెంటనే ప్రకటించాలి

**నల్లగొండ అర్బన్, అక్టోబర్14,( ప్రభాత వార్త:** రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలకు ప్రభుత్వం వెంటనే బీసీ బంధు పథకాన్ని ప్రకటించి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి గడ్డుకాలమే ఉంటుందని బిసి యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల దీపేందర్ హెచ్చరించారు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం మార్చిలో ముఖ్యమంత్రి కేసిఆర్ బీసీలకు బీసీబంధు ఇస్తానని ప్రకటించి 6 నెలలు గడుస్తున్నా నేటికీ బీసీ బంధు ప్రకటించకుండా బీసీలకు మొండిచేయి చూపించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను అణిచివేసే దిశగా రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ నిధులు కేటాయించకుండా వారిని ఆర్థికంగా దెబ్బతీస్తుందని అన్నారు. తక్షణమే బీసీబంధు ప్రకటించకపోతే రాబోయే ఎన్నికల్లో గడ్డుపరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో బీసీలు చూపించిన తెగువ స్ఫూర్తితో ఆర్థికంగా రాజకీయ రంగాలలో చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు ఎనిమిదేళ్ళు కావస్తున్నా నేటికి బీసీల జీవన విధానంలో ఆర్థిక స్థితిగతులలో మార్పు రాలేదన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బీసీల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, మారోజు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

**నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ అర్బన్, అక్టోబర్14, ప్రభాతవార్త:**



నల్గొండలో తెల్లవారుజాము నుండి భారీ వర్షం పడటంతో. పట్టణంలోని పలు కాలనీలు,ముఖ్యంగా మిర్యాలగూడ రోడ్ బృందావన్ కాలని జలమయమైనాయి. ముఖ్యంగా మిర్యాలగూడ రోడ్డు బృందావన్ కాలనీకి భారీ వరదరావడంతో కాలనీలోకి నీరు ప్రవేశించి కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బంది కలిగించింది. నడుములోతు నీళ్లతో ఇంటి నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా వరద రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు .విషయం తెలుసుకున్న నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. వర్షాలు పడ్డప్పుడు సహజంగా వచ్చే వరదకు అడ్డంగా ఇల్లు కట్టుకోవడం, వెంచర్ చేసిన యజమానులు నాలాలు మూసివేయడం, అడ్డంగా గోడలు కట్టడం,తో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని, చట్ట ప్రకారం వాళ్ళమీద చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు పట్టణంలో పలుచోట్ల ఇలాంటి సమస్యలను పూర్తిగా పరిష్కరించామని.. ఇక్కడ కూడా కాలనీవాసులు సహకరిస్తే భవిష్యత్తులో వరదరాకుండా, ఎంత ఖర్చైనా భరించి, పూర్తిగా సీసీతో కప్పి ఉంచే డ్రైనేజీ నిర్మాణం చేస్తామని, ఇందుకు అందరూ కాలనీవాసులు కూర్చొని మాట్లాడుకొని తమకు తెలియజేస్తే ఆ విధంగా చర్యలు తీసుకొని వెంటనే పనులు ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఇబ్రహీం, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు జాన్ శా', మాజీ సర్పంచ్ పొనుగోటి జనార్ధన్ రావు, మాజీ జెడ్పిటిసి పాలకూరి యాదయ్య,రత్నగిరి శ్రీనివాస్ . స్థానిక కాలనీవాసులు నామిరెడ్డి మహేంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

## మన ఊరు- మనబడి కార్యక్రమాల ద్వారా పాఠశాలల అభివృద్ధి

**తుంగతుర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** మన ఊరు-మనబడి కార్యక్ర`మాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిం చి,పాఠశాలలను బలోపేతం చేయడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని తుంగతు ర్తి వెలుగు పెల్లి. వెంపటి ప్రాథమికపాఠశాలను సంద ర్శించి మనఊరు మనబడి పనులను పరిశీలించి మాట్లాడారు.ఈ మేరకు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలకు లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా తొలిమెట్టు కార్యక్రమం ఏ విధంగా అమలు అమలు జరుగుతుందొ పరిశీలించారు,టిఎల్ఎం ఏ విధంగా ఉపయోగిస్తున్నారని పరిశీలించారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన పలు రిజిస్టర్ లను పరిశీలించారు.మధ్యాహ్న భోజన సమయంలో భోజనం యొక్క నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ నరసమ్మ, ఉపాధ్యాయ లుతదితరులు పాల్గొన్నారు.



## 30 తులాల బంగారం, లక్షనగదు చోరీ

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకాలనీలో శుక్రవారం మధ్యాహ్నం తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఒన్‌టౌన్ సిఐ రాఘువేందర్ తెలిపిన వివరాల ప్రకారం రిటైర్డ్ ఉద్యోగి చింతల శ్రీనివాస్, భార్య,కుమారుడితో కలిసి 12:30గంటలకు బ్యాంక్‌కు వెళ్ళారు. ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా 30తులాల బంగారం, లక్షరూపాయల నగదు దొంగతనానికి గురైనట్లు గుర్తించి ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.

## స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా గచ్చిబౌలి కబడ్డీ అకాడమీకి ఎంపిక

**నల్లగొండ అర్బన్, అక్టోబర్14,( ప్రభాత వార్త:**

నల్గొండ పట్టణంలోని చత్రపతి శివాజీ కబడ్డీ స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన చింతల హనుమాన్ హైదరాబాద్ సాయ్ కబడ్డీ అకాడమీకు గత నెల నిర్వహించిన దే బోర్డర్ సెలక్షన్ల లో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రతిభతో, సెలక్షన్ లో పాల్గొన్న మిగతా క్రీడాకారులందరిలో కెల్లా మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా ప్రధమంగా నిలిచి సాయ్ అకాడమీ గచ్చిబౌలి నందు స్థానం పొందాడని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మందడి నర్సిరెడ్డి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన హనుమాన్ గత 2 సంవత్సరాల నుండి నల్గొండ చత్రపతి శివాజీ కబడ్డీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం ప్రాక్టీస్ చేస్తున్నాడని, తల్లిదండ్రులు చింతల కుమారస్వామి అనిత లు ఇద్దరు దినసరి వ్యవసాయ కూలీలుగా జీవితం కొనసాగిస్తున్నారు.

## దుర్గా సన్నిధిన సామూహిక కుంకుమార్చనలు

**మేళ్ళచెరువు అక్టోబర్ 14 ప్రభాతవార్త** స్థానిక దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార చనలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, భజనలు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అసమానతలు లేనిదే బుద్ధిజం

**తిరుమలగిరి అక్టోబర్ 14 ప్రభాతవార్త**



బుద్ధిజంలో అసమానతలు, ఆధిపత్యం లేకుండా ఉంటుందని జంబుద్వీప జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తేపురం యాదగిరి, తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో డా.బి.ఆర్.అంబేద్కర్ బౌద్ధిజం స్వీకరించిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు గా అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు సమాజంలో ఆధిపత్యం, అసమానతలు ఉన్నందున అంబేద్కర్ బుద్ధిజాన్ని స్వీకరిం చారని చెప్పారు. ఈ కార్య క్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కందుకూరి సోమన్న మాదిగ, రహమాన్ అలీ, మల్లయ్య, ప్రవీణ్, రమేష్ తది తరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలకు బయలుదేరిన నాయకులు

**తిరుమలగిరి అక్టోబర్ 14 ప్రభాతవార్త**



విజయవాడలో జరుగుతున్న సిపిఐ జాతీయ మహాసభలకు తిరుమలగిరి మండల సిపిఐ నాయకులు, కార్యకర్తలుశుక్రవారం బయలుదేరి వెళ్లారు. మహిళ కార్యకర్తలు ఎర్ర చీరె కట్టుకొని, పురుషులు ఎర్ర షర్ట్ ధరించి సభకు వెళ్లారు. సభకు బయలుదేరిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లెంల యాదగిరి, మండల కార్యదర్శి వాసిరెడ్డి సోమిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.ఇగ్బాల్, శాంతికుమార్, కొమరెల్లి, చంద్రయ్య, అశోక్, తాయిద్, గట్టన్న, యాదమ్మ, నర్సమ్మ, సోమలక్ష్మి, శ్రీకాంత్, రాజమ్మలు తదితరులున్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలకు తరలి వెళ్లిన నేతలు

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త**
నేటి నుండి ఈనెల 18 వరకు విజయవాడలో జరగనున్న సిపిఐ పార్టీ 24వ జాతీయ మహాసభలకు నేరేడుచర్ల నుండి సిపిఐ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కా ర్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ ప్రజానీకం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పోరాటాలే పరిష్కారమని, దేశంలో జరిగిన అనేక పోరాటాలలో సిపిఐ ప్రధానపాత్ర పోషించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ భవిష్యత్‌లో ప్రభుత్వ ర ంగ సంస్థలు అనేవి లేకుండా చేయడమే నరేంద్ర మోడీ లక్ష్యమని విమర్శించారు. ఈ మహాసభలకు తరలివెళ్లినవారిలో మండల, పట్టణ సిపిఐ కార్యదర్శులు ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, సిపిఐ నాయకులు రావుల సత్యం, చిలకరాజు శ్రీను, అంబటి భిక్షం, సోమగాని వెంకటేశ్వర్లు, కొండా అంజయ్య, రేక ఉపేందర్, కటి కోల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**రామన్నపేట, అక్టోబరు14 ప్రభాతవార్త** ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రైతుసంఘం మండల కమిటీ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరికోతలు ప్రారంభమయ్యి 15రోజులు గడుస్తున్నా మార్కెట్లో దాన్యం రాసులు పోసి రైతులు పడిగాపులు కాస్తున్నా ఇప్పటికీ కొనుగోలు ప్రారంభించకపోవడంతో వాతావరణం సహకరించక వర్షాలు పడి ప్రతీ సంవత్సరం దాన్యం కోల్పోయి రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం స్పందించి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, లేని యెడల రైతుసంఘం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి బోయిన ఆనంద్, నాయకులు జెల్లెల పెంటయ్య బొడ్డుపల్లి వెంకటేశం, కందుల హనుమంతు, బల్గూరి అంజయ్య, భావండ్లపల్లి బాలరాజు, యం.డి రషీద్, పెండెం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## మహా సభలకు తరలి వెళుతున్న నాయకులు

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త**
సిపిఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో నిర్వహిస్తుండటంతో ఆ బహిరంగ సభకు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, సిపిఐ నాయకులు పశ్య వెంకటరెడ్డి నాయకత్వంలో హుజూర్‌నగర్ పట్టణంలోని 10, 11, 13 వార్డులలో పార్టీ అభిమానులతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దేవరం మల్లీశ్వరి మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టు పార్టీకి ప్రజలలో ఎప్పటికీ ఆదరణ తగ్గదని, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కమ్యూనిస్టులకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల విజయ, సుందరి పద్మ, సోమగాని లక్ష్మ మ్మ, ఎస్.కె.మీరాబి, చెనగాని రామనర్సమ్మ, పాలకూరి యశోద, శిగినం పుల్లమ్మ, పుల్లెంల ప్రమీల, కంచర్ల పుష్పమ్మ, పులి పద్మ, దేవరం రవీందర్‌రెడ్డి, జడ శ్రీనివాస్, ఇందిరాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**వేములపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**
మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు నల్లమోతు సిద్ధార్థ సారథ్యంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆపద సమయంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చెర్కుపల్లి కృష్ణవేణిసుమన్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చలిచీమలపాలెం గ్రామానికి చెందిన బొల్లేపల్లి వీరయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సర్పంచ్ చెర్కుపల్లి కృష్ణవేణిసుమన్ ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థకు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం వీరయ్య అంత్యక్రియలకు హాజరైన బంధు మిత్రులకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పేరాల రమేష్‌రావు, ఉప సర్పంచ్ లక్ష్మివెంకటనారాయణ, సబ్బు నర్సిరెడ్డి, ఈర్ల సత్యనారాయణ, కొప్పెర వెంకటనర్సయ్య, ఈర్ల వీరబాబు, పెద్ద వెంకన్న, బరిగల సత్యనారాయణ, బరిగల నరేష్, పేరపాక భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ప్రేమ భవిత విద్య

**శాలిగౌరారం, అక్టోబర్ 14 ప్రభాతవార్త** ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాలిట శాలిగౌరారం భవిత విద్యా వనరుల కేంద్రం ఒక వరంలా మారింది. వారిలో వికాసాన్ని కలిగించేందుకు నిర్వాహకులు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తూ ఆ పిల్లల్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అందరిలా ఆడలేరు... మాట్లాడలేరు. కనీసం నడవలేరు, వినలేరు కూడా. వీరి కోసం రాజీవ్ విద్యామిషన్ ప్రత్యేక చొరవతో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అనే పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ అందిస్తున్నారు. శరీరంలో అంగ వైకల్యం, మాటలు సరిగ్గా వినబడని పరిస్థితుల్లో ఉండే పిల్లల కోసం శాలిగౌరారం భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యా వనరుల కేంద్రం ఓ వరంగా మారింది. ఇందులో ఏడాది నుండి 14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలే ఉంటారు. తొమ్మిది సంవత్సరాల క్రితం శాలిగౌరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ విద్యా వనరుల కేంద్రాన్ని రాజీవ్ విద్యా మిషన్ ప్రారంభించింది. ఇందులో వినికిడి సమస్యలున్న పిల్లలు, మాటలు సరిగ్గా రాని వారు, నడవలేని పిల్లలతో పాటు మానసిక స్థితి సరిగా లేని వారికి ఫిజియోథెరపి, స్పీచ్ థెరపి, స్పెషల్ ఎడ్యుకేషన్, లివింగ్ స్కిల్స్ తదితర వాటిపై ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఇక్కడ ఉపాధ్యాయులు చిత్తలూరు భిక్షమయ్య, కొండ గీత శిక్షణ ఇస్తున్నారు. గతంలో ఏటేటా పిల్లలకు శిక్షణలో భాగంగా వినికిడి మిషన్లు, వీల్ చైర్లు, రాజీవ్ విద్యామిషన్ జిల్లా అధికారులు అందజేశారు. ఈ కేంద్రంలో ప్రస్తుతం 16 మంది పిల్లలు ఉన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయితీల నుండి పిల్లలు ఇక్కడకు వస్తుంటారు. ప్రతి శనివారం హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అందిస్తుంటారు. అదే విధంగా ప్రతి మంగళవారం ఫిజియోథెరపిలో పిల్లలకు శిక్షణ ఇస్తున్నారు. దీంతో పాటు సైదులు అనే వ్యక్తి కూడా వారంలో నాలుగు రోజుల పాటు కేంద్రంలోని పిల్లలకు శిక్షణలిస్తున్నారు.

**శిక్షణనివ్వడంలో ఆనందం: కొండ గీత, ప్రత్యేక ఉపాధ్యాయురాలు**
కేంద్రంలో గత మూడేళ్లుగా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శిక్షణనివ్వడం వివిధ అంశాలపై అవగాహన చేయడం ఎంతో ఆనందంగా ఉంది. తల్లిదండ్రులు ముందుకు వచ్చి సమస్యలున్న పిల్లలను కేంద్రంలో చేర్పించాలి.

**చాలా మంది పిల్లల్ని తీర్చిదిద్దాం: చిత్తలూరు బిక్షమయ్య, ప్రత్యేక ఉపాధ్యాయుడు**
రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో శాలిగౌరారం భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా వనరుల కేంద్రంలో గత మూడేళ్లుగా పిల్లలకు మాట్లాడడం, వినడం, నడిపించడంతో పాటు అన్నం తినడం తిన్నాక చేతులు కడుక్కోవడంపై శిక్షణలిస్తున్నాం. ఈ కేంద్రంలో ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. ఉచితంగానే నేర్పిస్తాం.

## ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

**మునుగోడు రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**
ముదిరాజుల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్‌ముదిరాజ్ అన్నారు. మండలంలోని కొంపెల్లి గ్రామంలో శాసనమండలి సభ్యులు తాత మదు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర ఉయంలో ముదిరాజులకు ఏడంతస్తుల భవనం నిర్మించబడుతుందని గుర్తుచేశారు. ముదిరాజ్‌లను గౌరవించిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపి టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి,టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, వెలుగురవి, బోళ్ల వెంకట్, డాక్టర్ గుండ్లపల్లి శ్రీనుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

**వేములపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులకు గీతన్నాబంధును అమలు చేసి ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలం కామేపల్లి గ్రామంలో అక్టోబర్ 19న యాదగిరిగుట్టలో నిర్వహించే కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికులందరికి ఉచితంగా మోటర్ సైకిళ్లను అందించి, కల్లుగీత కార్పోరేషన్‌కు ఐదు వేల కోట్ల బడ్జెట్‌ను కెటాయించి 560జీవోను యధావిదిగా అమలు చేయాలన్నారు. నిరా తాటీ,ఈత ఉత్పత్తి పరిశ్రమలను అన్ని జిల్లా కేంద్రాలలో నెలకొల్పి గ్రామాల్లో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్‌షాపులను తొలగించి మద్యపాన నిషేదం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 19న యాదగిరిగుట్టలో జరిగే బహిరంగ సభ సందర్భంగా నిర్వహించనున్న భారీ ప్రదర్శనలో జిల్లా నలుమూలలో ఉన్న గీతా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, లింగస్వామి, నాయకులు సైదమ్మ, బాదిని సైదయ్య, పుష్ప, తదితరులు పాల్గొన్నారు

## టిపియుఎస్ మండల కమిటీ ఎన్నిక

**మాడ్గులపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులకు గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్లు, బదిలీ నిర్వహించకపోవడంతో ఎంతో మంది ఉపాధ్యాయులు ఉన్న క్యాడర్‌లోనే రిటైర్ కావడం అత్యంత బాధకరమైన విషయమని, విద్యారంగం పట్ల వివక్ష కనిపిస్తుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు శ్రీరామ్ అన్నారు. శుక్రవారం స్థానిక మాడ్గులపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా దూపాటి రాజశేఖర్, ఉపాధ్యాక్షులుగా యానాల సరిత, విజయశ్రీ, కార్యదర్శులుగా జగదీశ్వర్‌రెడ్డి, నర్సయ్య, మల్లయ్యలను కార్యవర్గ సభ్యులుగా జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం, శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికైయ్యారు.

## దుప్పట్ల పంపిణీ

**కోదాడ రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులోని పటేల్ నగర్‌లో గత 30 సంవత్సరాలుగా గుడిసెలలో నివసిస్తూ సర్కస్ ఆటలు, చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న 50 మందికి, ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలోని 10 మంది వృద్దులకు చలికాలం సందర్భంగా దాతలు లింగస్వామి, చీదెళ్ల సురేష్, ఆధారపు మధుసూదన్‌రావు, నాగుబండి పురుషోత్తం, మట్టపల్లి శ్రీనివాసరావు, చిత్తలూరి కృష్ణ, పైడిమర్రి రామారావుల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు ఝాన్సీలక్ష్మి, ఉప్పలవంచు అశోక్‌కుమార్ నాగజ్యోతి, శ్రీనివాసరావు, పృధ్వీభవాని, చల్లా విజయశేఖర్, చీదెళ్ల కోటేశ్వరరావు, సేకు శ్రీనివాసరావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, కనమర్లపూడి నాగేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దాతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

**అనంతగిరి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప సన్నిధానంలో శుక్రవారం కొండపల్లి శ్రీవాత్సవ్ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు కొండపల్లి కిషన్‌రావు - రాణి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహజంచారు. సుమారు 200 మంది అయ్యప్ప మాలధారులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## నాయకుల మృతికి సంతాపం తెలిపిన దైద రవీందర్

**కేతేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి అనంతరెడ్డి మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ సంతాపం తెలిపారు. అనంతరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా మండల పరిధిలోని కొర్లపహాడ్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మాదగోని నర్సింహగౌడ్ అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, ఎండి యూసుఫ్, కందాల లింగారెడ్డి, సప్పిడి వెంకటరెడ్డి, రామిరెడ్డి, సురేందర్‌రెడ్డి, వంటెపాక రాజు, పందిరి సతీష్, నరేష్, బీరవోలు ఉపేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, గణేష్, బాబు, వంటెపాక శ్రవణ్, మాదగోని మహేష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారుల క్షేత్ర పర్యటన

**కేతేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
మండలంలోని కేతేపల్లి, కొత్తపేట గ్రామాల్లో శుక్రవారం మండల వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా వరి, పత్తి పంటలను పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంటలో లద్దె పురుగు ఉధృతిని గమనించినట్లు తెలిపారు. లద్దె పురుగు నివారణకు, వరిలో సుడిదోమ నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను గురించి రైతులకు వివరించారు. ఈ క్షేత్ర పర్యటనలో మండల వ్యవసాయాధికారి పురుషోత్తం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

**కోదాడ టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
ఎల్ఐసి పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచి జీఎస్టీని ఎత్తివేయాలంటూ చేస్తున్న ఆందోళనలో ఏజెంట్లు అందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని లియాఫీ కోదాడ డివిజన్ అధ్యక్షుడు కంజుల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలిండియా అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు చేస్తున్న సమ్మె ఐదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని, అదే విధంగా ప్రీమియంపై జీఎస్టీని లేట్ ఫీజుపై విధిస్తున్న జీఎస్టీని ఎత్తివేయాలన్నారు. ఎల్ఐసి వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా ఏజెంట్లు గత నాలుగు రోజులుగా చేస్తున్న ధర్నాకు కార్యాలయ ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి సోందుమియా, వెంకటాద్రి, మధిర వెంకటరెడ్డి, రామిరెడ్డి, ఖలీల్, కాటేపల్లి సూర్యనారాయణ, బివిఎల్ కాంతారావు, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి

**కోదాడ టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
పొద్దస్తమానం కష్టం చేస్తూ సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం తేవాలని ఆ చట్టం కోసం వ్యవసాయ కూలీలు అందరూ ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కౌన్సిల్ సభ్యులు ముల్కలపల్లి రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం మండల భాద్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1.50 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని, వీరి సంక్షేమానికి ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పాలకవర్గాలు తన ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసి నేటికీ అమలుకు నోచుకోలేదని వారన్నారు. సంక్షేమ రంగం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకవర్గాలు ఆ రంగాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న మౌళిక సమస్యలైన కూలీ, భూమి, ఉపాధిపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యకాస జిల్లా అధ్యక్షురాలు వెలిదె పద్మావతి, సోమపంగు జానయ్య, నరసాని వెంకటేశ్వర్లు, ఆరె రామకృష్ణారెడ్డి, నెమ్మాది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి

**నడిగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త** రైతులకు బ్యాంకుల నుండి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు అన్నారు. స్థానికంగా శుక్రవారం జరిగిన తెలంగాణ రైతాంగ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల్లో యుద్ద ప్రాతిపదికపై ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించాలన్నారు. స్వామినాధన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. మండల రైతు సంఘం అధ్యక్షుడిగా ఏనుగుల వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి బీరవెల్లి సుధాకర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె సయ్యద్ హుస్సేన్, బెల్లంకొండ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, కొరట్ల శ్రీనివాస్, మస్తాన్, సైదులు, వెంకటనారాయణ, వీరబాబు, సీతారాంరెడ్డి, ప్రసాద్, మల్లెల వెంకన్న, కేసగాని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సులభంగా అర్ధమయ్యేలా భోదించాలి

**నడిగూడెం, అక్టోబర్ 14 ప్రభాతవార్త** మండలంలోని చాకిరాల ప్రాథమిక పాఠశాలలో తరగతి గది పాఠ్య భోదనను ఎఫ్ఎల్ఎన్ నోడల్ టీమ్ శుక్రవారం పరిశీలించారు. 4, 5వ తరగతి విద్యార్థులు తెలుగు పాఠ్య భోదనను పరిశీలించిన అనంతరం నోడల్ అధికారి వి. శరత్‌బాబు పలు సూచనలిచ్చారు. సులభమైన పద్ధతిలో విద్యార్థులకు అర్ధమయ్యేలా భోదన చేయాలని సూచించారు. తరగతి గది పాఠ్య భోదన పరిశీలన ప్రాధాన్యతను తెలియజేశారు. భోదనా సమయంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను ఉపాధ్యాయులు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు రామానాయక్, రామారావు, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువకుడు నిఖిల్ హత్యపై సమగ్ర విచారణ జరపాలి

**మునగాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త**
గత ఐదు రోజుల క్రితం జిల్లా కేంద్రానికి చెందిన గిరిజన యువకుడు దారావత్ నిఖిల్ హత్య జరిగిన ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని గిరిజన శక్తి సూర్యాపేట జిల్లా ఇంచార్జి మాలోతు మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 9న మిత్రుని పుట్టిన రోజు వేడుకల కోసం బయటకు వెళ్లిన నిఖిల్ అదే రోజు రాత్రి మిస్సింగ్ అయి హత్యకు గురైనా నేటికీ దోషులను కనిపెట్టలేకపోవడం విచారకరమన్నారు. రెండు రోజుల తరువాత నిఖిల్ మృతదేహం చిలుకూరు వద్ద ఎస్సెస్పీ కాలువలో దొరికిన తరువాత ప్రేమ వ్యవహారం మూలంగానే నిఖిల్ హత్యగావించబడ్డాడని సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగిందన్నారు. నిఖిల్ కుటుంబ సభ్యులు కూడా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారని, నిఖిల్ ప్రేమించిన అమ్మాయి కుటుంబ సభ్యులే పక్కా పథకం ప్రకారం హత్య చేశారని ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాధు చేశారన్నారు. హత్యకు సంబంధించి సమగ్ర వివరాలు తెలుసుకోవడంలో, దోషులను అరెస్టు చేయడంలో పోలీసులు జాప్యం చేయవద్దన్నారు. ఇలాంటి ఘటనల పట్ల పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని, నిఖిల్ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని, కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# గీత కార్మిక సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**వేములపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులకు గీతన్నాబంధును అమలు చేసి ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలం కామేపల్లి గ్రామంలో అక్టోబర్ 19న యాదగిరిగుట్టలో నిర్వహించే కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికులందరికి ఉచితంగా మోటర్ సైకిళ్లను అందించి, కల్లుగీత కార్పోరేషన్‌కు ఐదు వేల కోట్ల బడ్జెట్‌ను కెటాయించి 560జీవోను యధావిదిగా అమలు చేయాలన్నారు. నిరా తాటీ,ఈత ఉత్పత్తి పరిశ్రమలను అన్ని జిల్లా కేంద్రాలలో నెలకొల్పి గ్రామాల్లో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్‌షాపులను తొలగించి మద్యపాన నిషేదం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 19న యాదగిరిగుట్టలో జరిగే బహిరంగ సభ సందర్భంగా నిర్వహించనున్న భారీ ప్రదర్శనలో జిల్లా నలుమూలలో ఉన్న గీతా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, లింగస్వామి, నాయకులు సైదమ్మ, బాదిని సైదయ్య, పుష్ప, శివ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# పత్తి పంటలను పరిశీలించిన ఎడిఎ ఎల్లయ్య

**మునుగోడు, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. ఎల్లయ్య శుక్రవారం మండలంలోని పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంటలలో కొన్ని తెగుళ్లను గుర్తించి వాటి నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో పత్తిలో తామర పురుగు ఆశించడం తలమాడు తెగులు వ్యాప్తికి కారణమవుతుందన్నారు. దీని నివారణకు ఫిప్రోనిల్, ఫ్లోనికామిడ్, ఇమిడాక్లోప్రిడ్ మందులను పిచికారీ చేయాలని సూచించారు. పారావిల్లు నివారణకు తెగులు సోకిన మొక్కల మొదలు తడిచేలా మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని అదే విధంగా పంటల త్వరగా కోలుకోవడానికి నేతిలో కరిగే ఎరువులు అయిన మల్టీకె లేదా 10 గ్రాముల యూరియా లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారీ చేయాలన్నారు. పత్తిలో బ్యాక్టీరియా నల్ల మచ్చ తెగులు నివారించడానికి 10 లీటర్లు నీటికి ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ లేదా ప్లాంట మైసిన్ లేదా 30 గ్రాముల రాగి దాతు సంబంధిత మందులను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారులు, రైతులు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**శాలిగౌరారం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



మండల పరిధిలోని భైరవునిబండ గ్రామంలో నల్లగొండకు చెందిన లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత కంటి వైద్య శిబరానికి గ్రామ ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. గ్రామ సర్పంచ్ దండ రేణుక అశోక్‌రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, గ్రామ ప్రజలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త** ప్రజల సమస్యల పరిష్కారామే మా ధ్యేయమని మానవ హక్కుల నల్లగొండ ఉమ్మడి జిల్లా సంఘం అధ్యక్షుడు యస్.కె.గౌస్‌పాష పేర్కొనా న్నరు. శుక్రవారం మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డు ఎన్ హెచ్ ఆర్ సీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో ప్రతి ఒక్కరికి జాతీయ మానవ హక్కుల సంఘంపై అవగాహన కల్పించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని వారి నమ్మకం కలిగేలా మానవ హక్కులకు భంగం కలిగించే శక్తుల ఆట కట్టించకపోతే మానవ మునుగడకు ముప్పం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ప్రజలకు జరిగినటువంటి అన్యాయాన్ని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మానవ హక్కులను గ్రామ గ్రామాన ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని సూచించారు. ప్రజలు అన్యాయానికి గురైనప్పుడు తమ దృష్టికి తీసుకువస్తే వారి మేము అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతి మనిషికి పుట్టినప్పటి నుండే మానవ హక్కులు కల్పించ బడ్డాయన్నారు. మనుష్యులకు జీవించే హక్కుతో పాటు వ్యక్తి స్వేచ్ఛ, వాక్ స్వేచ్ఛ, సమానత్వం, జీవించే హక్కులకు భంగం కలిగించరాదని ఇవన్నీ మానవ హక్కుల ఉల్లంఘనల కిందకే వస్తాయన్నారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలో సామాజిక సేవ విద్య ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజల మన్ననలు పొందుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి మండలశాఖ అధ్యక్షులు పెద్దిశెట్టి సత్యనారాయణ, కార్యదర్శి రమావత్ రమావత్ తుకారామ్‌నాయక్, పట్టణ అధ్యక్షులు ఎం.డి.అరీఫ్, నరేష్, మొయినొద్దీన్, మహేందర్, సుభాని, రాజేష్, కౌసర్, భోజ్య, సైదులు,నాగ శ్రీనివాస్, ఎస్ రమాదేవి పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త** మండల పరిధిలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామపంచాయతీలోని బాపూజీనగర్ వాటర్ పంప్‌హౌజ్ దగ్గర సర్వేనెంబర్ 202లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఎంపిటీసీ రమావత్ రాణి రాజు నాయక్ శుక్రవారం తహశీల్దార్ మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి సర్వే నెంబర్ 202 దేవరకొండ కొండమల్లేపల్లి ప్రధాన రహదారిపై రోజుకు కొద్దిగా అక్రమంగా కట్టడాలు జరుపుతున్న రెవిన్యూ అధికారుల నిమ్మకు నీరు ఎత్తినట్లు కూడా లేదని ఇంత వరకు పర్యవేక్షణ కూడా చేయకపోవం విడ్డురంగా ఉందన్నారు. ఈ విషయం పై అధుకారుల ఎన్ని సార్లు చెప్పిన గతంలోనే వారి చట్టాలు ఇచ్చారని చెబుతు చేతులు దులుపుకుంటున్నారు. ఇకనైన సంబంధింత రెవిన్యూ అధికారులు స్పందించి అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# అయిలయ్యను విమర్శించే స్థాయి కర్రె వెంకటయ్యకు లేదు సిరిగిరి విద్యాసాగర్

**ఆలేరు టౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**



అయిలయ్య ను విమర్శించే స్థాయి కర్రె వెంకటయ్యకు లేదు అని ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం న స్థానిక రహదారి బంగ్లా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ., అయిలయ్య కష్టపడి సంపాదించిన దాంట్లోంచి ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని, కరోనా కాలంలో నిత్యావసర సరుకులను ఇచ్చాడని,నియోజకవర్గ స్థాయిలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని , ఉచిత అంబులెన్స్ సేవలు నియోజకవర్గ స్థాయిలో అందుబాటులో ఉంటే, ప్రజలకు సేవ లు చేస్తుంటే చూసి ఓర్వలేక, క్యాసినో లో పత్తాలు ఆడుతూ, చిందులేస్తూ, మద్యం సేవించే నువ్వు ఐలన్న గురించి మాట్లాడే హక్కు లేదని, స్పెక్ట్రా కంపెనీకి రెండు వందల ఎకరాల భూమి లావాదేవీలు జరిపిన ఆధారాలు ఉన్నాయని,ప్రజా సేవలు చేస్తున్న ఐలన్నాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వెంకటయ్య వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో పట్టణ ప్రధానకార్యదర్శి మల్లెల్ల శ్రీకాంత్ బహదూర్ పేట మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, అంగడి ఆంజనేయులు, పర్రె రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నల్లగొండ అర్బన్ అక్టోబర్14 (ప్రభాతవార్త:** నల్లగొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామ మాజీ సర్పంచ్ జెల్లా రామలింగం శుక్రవారం మరణించగానల్లగొండ శాసన సబ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించినారు.వారి కుటుంబ సబ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి,నాయకులు, బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి,స్థానిక సర్పంచ్ తిరుమలేష్, మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్ , సింగిల్ విండో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, ఎంపీటీసీ ఇరిగి సహదేవ్, తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకటరెడ్డి,సర్పంచులు, ఉపేంద్ర చారి జంగయ్య,చింత సైదులు, దేప అమృతా రెడ్డి,పొగాకు గట్టయ్య పొడిశెట్టి రవి, భీమనపల్లి నగేష్ తదితరులు వెంట ఉన్నారు.

# అనాధ బాలికను పాఠశాలలో చేర్పించిన సీఆర్పీ

**పెన్ పహాడ్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన చిత్తలూరి శిరీష గత కొంత కాలం క్రితం తల్లిదండ్రుల్ని కోల్పోయి అనాధగా మారి గ్రామంలోని తన మేనత్త, మామయ్య చిత్తలూరి సైదులు వద్ద ఉంటూ పాఠశాలకు వెళ్లకపోవడంతోపాటు సరైన ఆలనా, పాలనా లేక అనాధగా, డ్రాపౌట్గా గుర్తించిన చిత్తలూరి శిరీషను సిఆర్‌పి మామిడి సైదయ్య శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆసియా బేగంకు విషయం తెలియజేసి శిరీషను పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, సిఆర్‌పిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కస్తూరిబా పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తూ పౌష్టికాహారాన్ని నాణ్యమైన విద్యను బోధిస్తున్నారని గ్రామాలలో, డ్రాపౌట్, తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలను మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బాలిక బంధువులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

**మునుగోడు రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** ముదిరాజుల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్‌ముదిరాజ్ అన్నారు. మండలంలోని కొంపెల్లి గ్రామంలో శాసనమండలి సభ్యులు తాత మదు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర ఉయంలో ముదిరాజులకు ఏడంతస్తుల భవనం నిర్మించబడుతుందని గుర్తుచేశారు. ముదిరాజ్‌లను గౌరవించిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపి టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి,టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, వెలుగురవి, బోళ్ల వెంకట్, డాక్టర్ గుండ్లపల్లి శ్రీనుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి సంస సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్‌టిసి సంస్థ ద్వారా ప్రజలకు కల్పిస్తున్న వివిధ రాయితీ పధకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని నార్కట్‌పల్లి ఆర్‌టిసి అసిస్టెంట్ మేనేజర్ పి.నాగశ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎమ్.ఎడవెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజల వద్దకు ఆర్‌టిసి కార్యక్రమంలో భాగంగా ప్రయాణీకులతో సమావేశంలోనామె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ఆర్‌టిసి కల్పిస్తున్న వివిధ పధకాలపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో సంస్థ సూపర్‌వైజర్స్ ఎండి.యాసిన్ అలీ, సిహెచ్.యం.చారి, శ్రీను, పరమేశం, సుధాకర్, నర్సింహ్మా, సాయి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోరాటానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



తమ హక్కుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కొరకు రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు 80 రోజులు చేసిన సుధీర్ఘమైన సమ్మె ఫలితంగా ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో సమ్మె విరమించుకోవడం జరిగిందని, ఈ సమ్మెకు తమకు ప్రత్యక్షంగా , పరోక్షంగా అన్ని విధాలుగా సహకరించిన రాజకీయ పార్టీల నాయకులకు , పోలీసులకు, ముఖ్యంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు మండల వీఆర్ఏల సంఘం సభ్యులు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో సమ్మె అనంతరం తిరిగి విధులలో చేరిన సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడారు. మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు బొల్లెద్దు లింగస్వామి మాట్లాడుతూ తక్కువ జీతంగా పనిచేసే గ్రామస్థాయి ఉద్యోగులు చేస్తున్న పోరాటం న్యాయమైనదేనని బలపరిచి సానుభూతి సంఘీభావం తెలిపిన ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ వారికి సహకారం ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో మండల వీఆర్ఏలు అందరూ పాల్గొన్నారు.

# ఇండియన్‌పాలిటి:

రాజ్యాంగ ప్రవేశిక:
ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

ప్రవేశికకు ప్రేరణ:
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

ప్రవేశిక:
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

ప్రవేశిక అర్థవివరణ:
భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

సార్వభౌమాధికారం:
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.
సామ్యవాదం:
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.
లౌకిక:
ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాంన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.
ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

ప్రజాస్వామ్యం:
అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దష్ఠ కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.

1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఒటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.
ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్బంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.
సమానత్వం:
పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.
సౌభ్రాతృత్వం:
సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సైభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.

రాజ్యాంగ ప్రవేశిక:
ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

ప్రవేశికకు ప్రేరణ:
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

ప్రవేశిక:
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

ప్రవేశిక అర్థవివరణ:
భారత రాజ్యాంగ ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

సార్వభౌమాధికారం:
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.
సామ్యవాదం:
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.
లౌకిక:
ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాంన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.
ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

ప్రజాస్వామ్యం:
అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దష్ఠ కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.
1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఒటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

గణతంత్ర రాజ్యం:
భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:
ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.
సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

చట్టం అమలు తేది:
1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

ప్రవేశికలోని ఆదర్శాలు:
స్వేచ్ఛ:

ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్బంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.
సమానత్వం:
పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.
సౌభ్రాతృత్వం:
సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సైభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.

జాతీయ ఐక్యత, సమగ్రత:
దేశంలోని ప్రజలు కలిసి ఉండటానికి, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, జాతీయ ఐక్యత తప్పనిసరి.
సమగ్రత అనే పదాన్ని 1976ల6 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశికలో పొందుపరిచింది. సమగ్రత ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది.
మనదేశంలో 1970వ దశకంలో అనేక ప్రాంతాల్లో ప్రాంతీయవాడం, వేర్పాటువాదం తలెత్తాయి. వీటి ఫలితంగా సమగ్రత అనే పదాన్ని ప్రవేశికకు చేర్చారు. దీని ప్రకారం భారత సమాఖ్య నుంచి ఏ ఒక్క ప్రాంతం లేదా రాష్ట్రం విడిపోవడానిఇక వీల్లేదు. ఐక్యత, సమగ్రతల ప్రధాన లక్ష్యం వేర్పాటు వాదాన్ని ఖండించటం.

బెరుబారి భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న ఒక ప్రాంతం. ఈ భాగాన్ని భారత్, పాక్ మధ్య మార్పిడి విషయంలో వచ్చిన విభేదాల విషయమై అప్పటి భారత రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఆర్టికల్ 143(1) ప్రకారం సుప్రీంకోర్టు సలహాలు కోరారు. ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

కేశవానంద భారతి కసు వర్సెస్ కేరళ రాష్ట్రం 1973:
ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ప్రవేశికను రాజ్యాంగంలో అంతర్భాగంగా పేర్కొంది. ఆర్టికల్ 368 ప్రకారం పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించవచ్చునని, అయితే రాజ్యాంగ మౌలిక స్వరూపందెబ్బ తినకూడదని పేర్కొంది. న్యాయ సమీక్షను రాజ్యాంగంలోని మౌలిక అంశంగా సుప్రీంకోర్టు పేర్కొంది